RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 05 పేజీలు - 08 బుధవారం 03 డిసెంబర్ 2025

## గద్వాల ఎస్సీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

**- 15 మంది విద్యార్థులకు అస్వస్థత, ఒకరికి సీరియస్**



**తొలి అక్షరం/జోగులాంబ గద్వాల,డిసెంబర్ 2:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మంగళవారం ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

## పార్లమెంటులో సర్ ఆందోళనలు

- ఉభయసభల్లో చర్చకు పట్టు
- గందరగోళం మధ్య లోక్‌సభ నేటికి వాయిదా




## 50 రోజుల్లో 2వేల మంత్రాల పఠనం

**- కాశీ కుర్రాడు వేదమూర్తికి మోడీ ప్రశంసలు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, 2 :** ఏళ్ల పండితుడు వేదమూర్తి దేవావ్రత్ మహేశ్ రేఖీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. దండక్రామ పారాయాణాన్ని పూర్తి చేసిన క్రమంలో ఆ కుర్రాడిని ప్రధాని మెచ్చుకున్నారు. శుక్ల యజుర్వేదంలోని మధ్యాంధినిలో ఉన్న సుమారు 2000 మంత్రాలను ఆ యువకుడు పారాయణం చేశారు.

మిగతా2లో...

## ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

- తెలంగాణ ఏర్పాటుకు పునాది పడింది ఇక్కడే
- తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ పేరుతో ఎర్త్ వర్సిటీ
- గ్రామాల్లో మంచి సర్పంచ్‌నే ఎన్నుకోండి
- మంత్రులతో కలిసి పనిచేసే వారినే ఆదరించండి
- కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి సిఎం రేవంత్ శంకుస్థాపన




**తొలి అక్షరం/కొత్తగూడెం,డిసెంబర్ 2 :** ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు.

మిగతా2లో...

## పవన్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దు

**- జనసేన పార్టీ ప్రకటన విడుదల**




**తొలి అక్షరం/అమరావతి,డిసెంబర్ 2 :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వస్తోన్న విమర్శలపై జనసేన పార్టీ స్పందించింది. రైతులతో ముచ్చటిస్తూ చెప్పిన మాటలను వక్రీకరిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం దృష్ట్యా పవన్ కల్యాణ్ మాటలను వక్రీకరించవద్దని

మిగతా2లో...

## అమిత్ షాతో లోకేశ్ తదితరుల భేటీ

- మొంథా తుఫాన్ నష్టంపై వివరణ
- త్వరగా సాయం కోరిన లోకేశ్
- ఏవియేషన్ సిటీపై జీఎంఆర్ అధికారులతో చర్చ




## రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

**అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 2:** రోహింగ్యా శరణార్థులను వెనకేసుకుని వచ్చేలా పిటిషన్ దాఖలు చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. రోహింగ్యాల అదృశ్యంపై దాఖలైన హెబి యస్ కార్పస్ పిటిషన్ విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టుకీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి..

మిగతా2లో...

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

- నేడు ప్రధానిని ఆహ్వానించనున్న సిఎం రేవంత్
- వివిధ రాష్ట్రాల బాధ్యతలు మంత్రులకు అప్పగింత




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 2 :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ప్రధాన మంత్రి మోదీ సహా అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఢిల్లీ వెళ్తోన్న సీఎం రేవంత్‌రెడ్డి.. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. 'తెలంగాణ రైజింగ్-2025' సదస్సుకు రావాలని ప్రధానిని ఆహ్వానించనున్నారు. అనంతరం పలువురు కేంద్రమంత్రులనూ సదస్సుకు ఆహ్వానించాను న్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే సహా ఇతర కేంద్రమంత్రులను ఆహ్వానించనున్నారు.

మిగతా2లో...

## పవన్ జీ క్షమాపణలు చెప్పండి



- లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్
- సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 2 :** ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్

మిగతా2లో...

## హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

- ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన
- నేటి నుంచి రెండ్రోజులు ఎనిమిది బృందాల పర్యటన
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 2 :** గ్రేటర్ పరిధిలోని రూ.5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు

మిగతా2లో...

## నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

- సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- పిసిసి సమావేశంలో సిఎం రేవంత్ కీలక ప్రసంగం

2లో



## అధిష్ఠానం ప్రకటిస్తే డీకే శివకుమార్ సీఎం అవుతాడు : సిద్ధరామయ్య




**తొలి అక్షరం/కర్ణాటక,డిసెంబర్ 2 :** కర్ణాటకలో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డికే శివకుమార్ మధ్య సీఎం కుర్చీ కోసం రాజుకున్న వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో.. కాంగ్రెస్ పార్టీ నష్ట నివారణ చర్యలకు పూనుకుంది. బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ ఏర్పాటు చేసి ఐక్యతను చాటుకోవాలని సూచించింది. దాంతో ఇప్పటికే సిద్ధరామయ్య ఇంట్లో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ ముగిసింది. ఇవాళ డీకే శివకుమార్ రెండో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ కూడా నిర్వహించారు.ఆ సమావేశం అనంతరం సిద్ధరామయ్య మీడియా తో మాట్లాడుతూ.. పార్టీ అధిష్ఠానం ప్రకటిస్తే డీకే శివకుమార్ సీఎం అవుతాడని అన్నారు. మా ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని, ఇద్దరం కలిసికట్టు గా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని చెప్పారు. ఇద్దరికీ హైకమాండ్ ఆదేశాలే శిరోధార్యమని, ఎవరు

మిగతా2లో...

# అమిత్ షాతో లోకేశ్ తదితరుల భేటీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 2 :** మొంథా తుఫాన్ ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్నే మిగిల్చింది.. ఇప్పటికే ప్రాథమిక అంచనాలపై కేంద్రానికి నివేదిక చేరగా.. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ నష్టం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో తుపాను నష్టాలపై మంత్రి నారా లోకేష్ పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రి లోకేష్, రాష్ట్ర హోంమంత్రి అనిత ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, పునరావాస చర్యలు, నష్టపరిహారం అవసరాలపై సమగ్ర వివరాలు లోకేష్ అందించారు. తుపాను వల్ల మొత్తం రూ.6,352 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నివేదికలో పేర్కొంది.మొంథా తుపాను మొత్తం 3,109 ప్రభావిత గ్రామాల్లో ప్రభావం చూపించింది.. తుపాను తీరం దాటి సమయం: అక్టోబర్ 28 రాత్రి, కాకినాడ సమీపంలో గాలి వేగం గంటకు 100 కి.మీ వేగంతో ఉంది. అయితే, పునరావాస చర్యల్లో 1.92 లక్షల మందిని 2,471 శిబిరాలకు తరలించాం. తుఫాను అనంతరం ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున వెంటనే రూ.3,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం పంపిణీ చేసింది. అదేవిధంగా, కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టినట్లు లోకేష్ వివరించారు. అత్యవసర అవసరాల నిమిత్తం రూ.60 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే దిల్లీలో ఏపీ మంత్రి లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరున్న జీఎంఆర్ సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో మంత్రి లోకేశ్ మంగళవారం భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల.. విద్య, శిక్షణకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఏపీ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వంచలోనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని అన్నారు. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60 ఏండ్లు ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్,శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా..ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం,రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల పొంగులేటి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపిలు పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 2 :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపుని చ్చారు. సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఆయన పునరుద్ఘాటించారు. మంగళవా రం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచ స్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామ న్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడుతూ.. నాచారం ప్రాంతంలోని పరిశ్రమలను పట్టణం వెలుపలకు మార్చాలని, ఇందుతో మధ్యతరగతి కుటుంబాలు భూములు కొనుగోలు చేయగలవని, పేదలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.తాను సీఎం అయ్యే ముందు కొంతమంది పై కోపం ఉన్నా, ఇప్పుడు పనిపై దృష్టి పెట్టి సైలెంట్‌గా ముందుకు సాగుతున్నానని చెప్పారు. కాంగ్రెస్‌లో విభిన్న మనస్తత్వాలు ఉన్నప్పటికీ, మంచి అభిప్రాయం, మంచి ఉద్దేశాలు మాత్రం ఏకం గా ఉండాలని సూచించారు. ఇక చివరలో.. రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన బాధ్యత మనదే. నేను సీఎం కావచ్చు, కానీ ఆ పదవులు పొందడం నిజమైన కష్టమే. ఆ విలువ మీకు తెలుసు. అందరం కలిసే పని చేసినప్పుడే కాంగ్రెస్ బలపడుతుందని అన్నారు. టిపిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు.ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి.డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా..క్లస్టర్-1లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు.క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు.క్లస్టర్-3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు.క్లస్టర్-5లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు.క్లస్టర్-6లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు. క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో సర్ ఆందోళనలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 2 :** ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనకు దిగడంతో పార్లమెంట్ ఉభయసభలు దద్ధరిల్లాయి. ఓట్ చోరీ, గద్ది చోరీ అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. ఫలితంగా ఉభయసభల్లో గందరగోళం నెలకొన్నది. లోక్‌సభ ను కంట్రోల్ పెట్టేందుకు స్పీకర్ ఓంబిర్లా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో స్పీకర్ ముందుగా సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో మధ్యాహ్నం 2 గంటల వరకు సభ వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ పునఃప్రారంభ మైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. గందరగోళం కొనసాగింది. దాంతో స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు. అంతకుముందు ప్రతిపక్ష సభ్యులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి ఓట్లు దోచిపెట్టే పని చేస్తున్నదని విమర్శించారు.

# 50 రోజుల్లో 2వేల మంత్రాల పఠనం

(మొదటి పేజీ తరువాయి)

వరుసగా 50 రోజుల్లో ఆ మంత్రాలను అతను వల్లించాడు. ఇదో గొప్ప ఘనత అని ప్రధాని మోదీ తన ప్రశంసలో పేర్కొన్నారు. రాబోయే తరాలు ఈ అద్భుత ఘనతను గుర్తుంచుకుంటాయని అన్నారు. భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఆ కుర్రాడు సాధించిన ఘనతను గర్విస్తారన్నారు. ఎటువంటి అవరోధాలు లేకుండా శుక్ల యుజుర్వేదంలోని 2 వేల మంత్రాలను ఆ యువకుడు పఠించినట్లు చెప్పారు. కాశీ నియోజకవర్గానికి చెందిన ఆ కుర్రాడు ఆ పవిత్ర పట్టణంలో అసాధారణ ఫీట్‌ను సాధించడం పట్ల సంతోషంగా ఉందని ప్రధాని అన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో మోదీ మెసేజ్ చేశారు. ఆ కుర్రాడికి సపోర్టు ఇచ్చిన కుటుంబసభ్యులకు, పండితులుకు, సంస్థలకు ప్రధాని థ్యాంక్స్ తెలిపారు. మరో వైపు హర్యానాలోని జాజర్‌లో ఉన్న సిద్ధ బాబా పాల్‌నాథ్ ఆశ్రమాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. ప్రాణ ప్రతిష్ఠ, ఆత్మ భండార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సనాతన సంస్కృతి, మానవ పరిణామ క్రమంలో దాని ప్రభావాన్ని ఆయన తన ప్రసంగంలో తెలిపారు.

# పవన్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దు

(మొదటి పేజీ తరువాయి)

జనసేన పార్టీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కోనసీమ జిల్లాలో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను పరిశీలించేందుకు అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా భాసిల్లుతున్నాయి. రాష్ట్రం విడిపోవడానికి కారణం వీటి పచ్చదనమే. నిత్యం పచ్చగా ఉంటుందని తెలంగాణ నాయకులంతా అంటారు. ఇప్పుడు కొబ్బరికి దిష్టి తగిలినట్లుంది అని పవన్ వ్యాఖ్యానించారు.

# రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

(మొదటి పేజీ తరువాయి)

న్యాయస్థానం అసాధారణ రక్షణలు కల్పించాలా అని ప్రశ్నించింది. రోహింగ్యాలు అదృశ్యమవుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా 'వారికి రెడ్‌కార్పెట్ వేసి.. ఆహ్వానించాలని మీరు కోరుకుంటున్నారా' అని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించింది. రోహింగ్యాలు సొరంగ మార్గాల ద్వారా భారత్‌లోకి వచ్చి.. ఆహారం, ఆశ్రయం వంటి హక్కులను డిమాండ్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. 'ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు ఉంది. చొరబాటుదారులు చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే.. వారిని ఇక్కడ ఉంచాల్సిన బాధ్యత మనకు ఉందా?' అని వ్యాఖ్యానించింది.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు పలువురు మంత్రులు గురువారం వివిధ రాష్ట్రాలకు వెళ్లి సీఎంలను ఆహ్వానించనున్నారు. రాష్ట్ర ఎంపీల బృందం.. దిల్లీ సీఎం, కేంద్రమంత్రులు, గవర్నర్లను ఆహ్వానించనుంది. ఈ మేరకు మంత్రులకు ఆహ్వాన బాధ్యతలను అప్పగించారు. ఇందులో భాగంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి - జమ్ముకశ్మీర్, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్లి సిఎంలను ఆహ్వానిస్తారు. దామోదర్ రాజనర్సింహ - పంజాబ్, హరియాణాలకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి - ఆంధ్రప్రదేశ్ శ్రీధర్‌బాబు - కర్ణాటక, తమిళనాడు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి - ఉత్తర్‌ప్రదేశ్, పొన్నం ప్రభాకర్ - రాజస్థాన్ కొండా సురేఖ - ఛత్తీస్‌గఢ్, సీతక్క - పశ్చిమ బెంగాల్, తుమ్మల నాగేశ్వరరావు - మధ్యప్రదేశ్, జూపల్లి కృష్ణారావు - అస్సాం, వివేక్ - బిహార్, వాకిటి శ్రీహరి - ఒడిశా, అడ్లూరి లక్ష్మణ్ - హిమాచల్‌ప్రదేశ్, మహ్మద్ అజారుద్దీన్ -మహారాష్ట్ర సీఎంను ఆహ్వానించనున్నారు.

# పవన్ జీ క్షమాపణలు చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయా లతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు.ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# అధిష్ఠానం ప్రకటిస్తే డీకే శివకుమార్ సీఎం అవుతాడు : సిద్ధరామయ్య

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పుడు ఏ పదవిలో ఉండాలనే విషయాన్ని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని సిద్ధరామయ్య తెలిపారు.సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య సీఎం పదవి కోసం విభేదాలు నెలకొన్నాయని గత కొన్ని రోజులుగా ప్రచారం జరిగింది. ఒక దశలో సీఎం, డిప్యూటీ సీఎం సోషల్ మీడియాలో పోటీపోటీగా పోస్టులు పెట్టుకునే స్థాయికి గొడవ చేరింది. ఈ క్రమంలో రంగంలోకి దిగిన హైకమాండ్ ఆదేశాలతో నేతలిద్దరూ వెనక్కి తగ్గారు. హైకమాండ్ సూచన మేరకు బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లు నిర్వహించారు.

# పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విద్యావంతులు





**తొలి అక్షరం/వలిగొండ, డిసెంబర్, 02:** త్వరలో జరగబోయే రెండవ దశ స్థానిక సంస్థల ఎన్నికలలో వలిగొండ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బండారి స్వప్న రాము ఏ స్సీ మహిళా విభాగం లో నామినేషన్ దాఖలు చేసారు బండారి రాములు MCA , LLB కంప్లీట్ చేసి ఉస్మానియా యూనివర్సిటీ లో జర్నలిజం చదువుతున్నారు వారి భార్య కూడా M.Tech, M.sc చదువుకొని ఉన్నత చదువుల చదివి రిజర్వేషన్ విభాగం లో మహిళకు కేటాయించడం తో గ్రామానికి సేవ చేయాలనే ఉదేశ్యం తో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలవాలనుకున్నారు కానీ కొంత మంది స్వార్ధ రాజకీయ నాయకుల ప్రయోజనాల కోసం ఏకపక్ష నిర్ణయాలతో చాల ఏండ్లుగా పార్టీ కి సేవ చేస్తున్న విద్యావంతులకు టికెట్ కేటాయించకపోడం తో గ్రామం లోని యువకులు ప్రజల సూచనతో రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు ప్రజలందరూ విద్యావంతులుగా మాకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్నీ అభివృద్ధి పదం లో ముందుకు తీసుకెళతాం అని సూచించారు .....ఈ విషయం మీద స్థానిక మ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి కూడా పిర్యాదు చేస్తామని తెలిపారు .

# బిజెపి అభ్యర్థిని గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడు: బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్



**తొలి అక్షరం, వలిగొండ, డిసెంబర్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారతీయ జనతా పార్టీ బలపరిచిన గోకారం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి చెరక దానయ్య గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడని బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ అన్నారు. అనంతరం గ్రామంలో బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు కలిసి వరకట్పల్లి నామినేషన్ కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ... గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మొగిలిపాక గ్రామ ప్రజలు నాకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మొదటి వార్డు సభ్యురాలుగా రాధారపు భాగ్యలక్ష్మి, ఎనిమిదో వార్డు సభ్యులుగా వైరు మల్లేష్ గౌడ్, పదో వార్డు సభ్యురాలుగా సువర్ణల నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గీసుకొండ సర్పంచ్ అభ్యర్థిగా భరత్ కుమార్



**తొలి అక్షరం/పరకాల :** పరకాల నియోజకవర్గం 2వ విడత సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా భారతీయ జనతా పార్టీ తరపున పరకాల నియోజకవర్గం లోని గీసుగొండ మండల్ గీసుకొండ గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా జనగాపు భరత్ కుమార్,వార్డ్ మెంబర్ల అభ్యర్థులుగా పాకంటి శ్రీకాంత్ కత్తి హేమలత కోట ఏలియా చాపర్తి స్వాతి ముల్క సత్యనారాయణ మైదం భవాని కందికొండ ప్రదీప్ సుజాత కోట అనిల్ గీసుగొండ గ్రామం గౌడ సంఘం కులదేవత శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు నామినేషన్ వేసిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులను అభినందిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయమే లక్ష్యమని గ్రామాల్లో అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొంగర రవి జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్ జిల్లా కార్యదర్శి కూతురు రాజు పరకాల నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివ కుమార్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కటైన కాంగ్రెస్ టిఆర్ఎస్ సిపిఎం



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 2:** కాంగ్రెస్. టిఆర్ఎస్ సిపిఎం మూడు పార్టీల సమావేశంలో బండ సరోజఅంజి రెడ్డి ని గ్రామ సర్పంచిగా టిఆర్ఎస్ సిపిఎం పార్టీలుబలపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోషబోయిన మల్లేష్ మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు సిపిఎం పార్టీ గ్రామం శాఖ కార్యదర్శి పులి బిక్షమయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చలమల లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది

# క్షేత్రస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి కృషి

**● డిసిసి అధ్యక్షురాలుగా నియామక పత్రం అందుకున్న డా"భూక్యా ఉమా మురళి నాయక్**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 2:** క్షేత్రస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉమా మురళి నాయక్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర రాజధాని గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఇంచార్జి మీనన్ నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రులు ,పార్టీ సీనియర్ నాయకులు వీరితో పాటు మహాబూబాబాద్ నూతన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన డా"భూక్యా ఉమా మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు నియామకపత్రాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డా"ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని అంతే కాకుండా మానుకోట జిల్లా కాంగ్రెస్ అంటే కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని అన్నారు.అంతేకాకుండా నా మానుకోట జిల్లాలో బూతు స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నాయకత్వాన్ని బలోపేతం చేయడం తో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు..నిరుపేదల అభివృద్ధికోసమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని జిల్లాల్లో ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని, ఎల్లవేళలానైనా కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు.

# చలో ఢిల్లీ కార్యక్రమంతో బీసీల సత్తాను చాటాలె...

**● చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు**



**తొలి అక్షరం/హన్మకొండ:** బీసీ రిజర్వేషన్ల పేరుతో నాటకాలా డుతున్న కాంగ్రెస్,బిజెపి పార్టీలపై బీసీ జేఏసీ యుద్ధభేరి మోగించింది.ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో హన్మకొండలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ లు హాజరై చేలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆ రెండు పార్టీలపై ఆయన యుద్ధం ప్రకటించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీల బీసీ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, బీసీ సమాజం ముందు రెండు పార్టీలను దోషులుగా నిలబెడతామన్నారు. బీసీ రిజర్వేషన్లు వచ్చుడో, కాంగ్రెస్ బిజెపి, పార్టీలను భూస్థాపితం చేసుడో అనే విధంగా ఉద్యమ కార్యాచరణను రూపొందించి నట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఇప్పటికైనా జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్టసభలతో పాటు, స్థానిక సంస్థల కోటాలో, విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లను కల్పించాలని ఆయన కాంగ్రెస్, బిజెపి పార్టీలను డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ కార్యక్రమంతో బీసీ సమాజమంతా తమ గర్జనను వినిపించేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డా. చిర్ర రాజు గౌడ్,డా. సంగాని మల్లేశ్వర్,బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డపల్లి రఘుపతి, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజ దేవి, తెల్ల సుగుణ, పల్లెపు సమ్మయ్య, అమరావది సారంగపాణి, చిర్ర సుమన్ గౌడ్, కరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు

# చిరుమర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 2:** రామన్నపేట మండలం లోని బోగారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి రమేష్ గౌడ్ సహకారంతో గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత కూనూరు సాయి కుమార్ గౌడ్ తన కార్యకర్తలు సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నార్కట్ పల్లి తన క్యాంపు కార్యాలయంలో మంగళవారంబీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసం పూరితమైన హామీలు ఇచ్చారని, విమర్శించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వ అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు మొగ్గు చూపినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమీ అందించలేదని బిఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కోసం ఈ చేరికలు అధికంగా ప్రేరణగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోగారం గ్రామ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ సరళిని పరిశీలించిన రాష్ట్ర అబ్జర్వర్



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 2 :** మండల కేంద్రంతో పాటు ఆగపేట గ్రామం బిర్ సేటు గూడెంలో మంగళవారం రాష్ట్ర ఎన్నికల నామినేషన్ ను పరిశీలకులు, పరిశీలించారు. వారు రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేసి నామినేషన్ పత్రాలను పరిశీలించి తీసుకోవాలని సూచించారు.

# రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలే సర్పంచ్ అభ్యర్థులకు గెలిపిస్తాయి : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 2:** స్థానిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు మంగళవారం ఆయన మండల కేంద్రంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేదలకు అందిస్తుందన్నారు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి రేషన్ కార్డు తదితర పథకాల ద్వారా సంక్షేమాన్ని అందించిందన్నారు మండలంలోని ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు శ్రీకారం చుట్టాలని ఆయన కోరారు మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలపొందాలని ఆయన సూచించారు మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ నాయకులు బాలాజీ రవీందర్ రాము వెంకన్న లింగారెడ్డి గీర్వాణి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పీడీ




**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 2:** దంతాలపల్లి మండలంలోని తూర్పు తండ గ్రామంలో ఇటీవల ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఐకెపిపిడి మధుసూదన్ రాజు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యమును దళారులకు అమ్మొద్దన్నారు ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను రెండు రోజుల్లో తమ ఖాతాలలో జమ చేస్తుందని పేర్కొన్నారు రైతులు వర్షం పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతుల కోసం ప్రభుత్వం తార్పాలిన్ అందుబాటులో ఉంచిందని సూచించారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం సంజీవరావు సిసి బీముడు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# హాలో ఉద్యమకారుడా చలో ఎల్బీనగర్

**తొలి అక్షరం/ రామన్నపేట,డిసెంబర్ 2:** ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపు మేరకు తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ఉద్యమకారులంతా శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్రను అలకాపురి చౌరస్తా నుండి ఎల్బీనగర్ చౌరస్తాలోని శ్రీకాంతాచారి విగ్రహం వరకు పాదయాత్రను నిర్వహిస్తారని,ఈ పాదయాత్రలో అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు పాల్గొని శ్రీకాంతాచారికి నివాళు లర్పించి ఈ వర్ధంతిని ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00గంటల వరకు నిర్వహిస్తారని,తొలి దశ మలిదశ ఉద్యమకారులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఇకనైనా ఈ ప్రభుత్వం గ్రహించి ఉద్యమకారుల గూర్చి చర్చించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేనియెడల తిరుగుబాటు తప్పదని ఉద్యమకారులకు ఉద్యమాలు చేయడం వెన్నతో పెట్టిన విద్యని ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.



## ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపిన పూర్వ విద్యార్థులు



**తొలి అక్షరం/శంబునిపేట:** హిందీ పండిట్ గా పాఠాలు చెప్పిన ఉపాధ్యాయుడు రవీందర్ సన్మాన సభ లో పాల్గొన్న శాయంపేట జాగీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1997 - 98 పదవ తరగతి పూర్వ విద్యార్థులు శాలువా,పూలబొకే తో సగౌరవంగా సన్మానించారు. 1993 లో ఉపాధ్యాయ వృత్తిలోచేరి ఇప్పటి వరకు విద్యార్థులకు విద్యాబోధనతో బాటు అన్ని రంగాలలో మెళుకువలు నేర్పి,ఉద్యోగ విధినిర్వహణలో అందరి మన్ననలు పొందుతూ స్కూల్ అసిస్టెంట్ గా శంబునిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన బండ రవీందర్ కు హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు... వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ శాయంపేట జాగీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు రవీందర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## రామన్నపేట బీఎస్పీ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నకిరేకంటి నరేష్ నామినేషన్







**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 2:** రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీఎస్పీ మండల అధ్యక్షులు నకిరేకంటి నరేష్ మంగళవారం రామన్నపేటలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడినుండి ర్యాలీగా నామినేషన్ కేంద్రం వరకు బిఎస్పి పార్టీ నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు తో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు నరేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చినంటి ఆయుధం ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని. నామినేషన్ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గూని రాజు పావురాల నరసింహ యాదవ్ గ్యార మారయ్య నోముల రాజు తదితరులు పాల్గొన్నారు...

## 7వ వార్డ్ అభ్యర్థిగా చౌడపురం రమేష్

**ప్రజల ఆంక్షలుకు అనుగుణంగా మీ ముందుకు వచ్చా**

**దీవించండి... వార్డును అద్భుతంగా తీర్చిదిద్దుతా**



**తొలి అక్షరం/షాబాద్,డిసెంబర్ 02:** షాబాద్ మండలం కుర్వగూడ ఏడో వార్డు అభ్యర్థిగా ప్రగతి ఏజెండగా మీ ముందుకు వచ్చాను. వార్డులో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా తీర్చి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దే బాధ్యత నాది. మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి. ప్రగతి ఫలాలు అందించేందుకు నిరంతరం పాటు పడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థి బంగారం పల్లి వనిత ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు.

## పెద్దవంగర మండలంలో ముగిసిన 2వ వీడుత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

**పెద్దవంగర డిసెంబర్ 2( తొలి అక్షరం):** మండలం లోని ముగిసిన రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిసిన సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాలలో అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ లో ఉన్న నాయకులు అత్యుత్సాహంతో పనిచేసిన కార్యకర్తలు వారికి తగిన విధంగా సర్పంచ్ కానీ వార్డ్ మెంబర్స్ సిట్లు దక్కకపోవడంతో ఆందోళనతో ఎటు అర్థం కాక ఒక్క పార్టీ నుండే చాలా సభ్యులు సర్పంచ్ సీటు కోసం నామినేషన్ దాఖలు చేయడం జరుగుచున్నది గ్రామాలలో పంచాయతీ ఎన్నికల అనగానే ఒక దగ్గరకు వచ్చి గ్రామ సభ పెట్టుకొని గ్రామంలో ఉన్న ప్రజలంతా కూర్చొని ఎవరిని సర్పంచ్ గా నియమించాలని గ్రామ పెద్దలు నిర్ణయించేది గ్రామానికి సేవ చేసే మనిషి మానవత్వంతో ఉండి పదిమందికి సేవాగుణం కలిగిన వ్యక్తి వారిని గ్రామంలో ఉన్న పెద్దలు నిర్ణయించుకోవడం జరిగేది . అలాకాకుండా ఇప్పుడున్న కాలంలో పార్టీలో కలహాలు ఏర్పడి గ్రూపులుగా విడిపోయి నేనంటే నేను సర్పంచ్ అనీ ఎవరికి వారే సొంతంగా నామినేషన్ వేయడం జరుగుతున్నది అసలు వీరు సర్పంచి పదవి కోసం పాటుపడుచున్నారు కానీ ప్రజలకు సేవ చేయాలనేది తపనతోటి చేస్తున్నారనేది కాదని ప్రజల్లో చాలా ఆందోళన కలిగిస్తున్నటువంటి విషయంగా మండలం లోని ప్రజలు ఆందోళనలో ఉన్నారు


## 20 రోజులు అవుతున్న నీరు నిల్వ ఉండి ప్రయాణకులు తీవ్ర ఇబ్బందులు



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 2:** రామన్నపేట సిరిపురం మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ దగ్గర వర్షాలు వెలిసి 20 రోజులు అవుతున్న నీరు నిల్వ ఉండి ప్రయాణకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇట్టి విషయంలో రైల్వే అధికారులు వెంటనే చొరవ తీసుకొని పరిష్కార మార్గం చూపాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ అన్నారు సముద్రాలపై రైల్వే ట్రాక్లు నిర్మాణం చేసి రైల్వే వ్యవస్థను పటిష్టంగా తయారు చేసినటువంటి అధికారులు ఇక్కడ ఉన్న చిన్న సమస్యను పరిష్కారం చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడకపోవడం విచారకరమైన విషయం అన్నారు ఇక్కడ ప్రతినిత్యం వెహికల్స్ లోకి సైలెన్సర్ లోకి నీరు పోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇట్టి విషయంలో రైల్వే అధికారులు ప్రత్యేకమైన చొరవ చూపాలని అన్నారుప్రతి సంవత్సరం కూడా ఇట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయినా కానీ పరిష్కారం చూపకపోవడం విచారకరమని వెంటనే పరిష్కార మార్గం చూపి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారుఈ యొక్క కార్యక్రమంలో నాయకులు గోషిక చక్రపాణి, గంజి సత్యనారాయణ, కంకల మల్లేశం, నిమ్మల మధు, బడుగు రమేష్, తదితరులు పాల్గొన్నారు

## యుద్ధ కళలతోనే ఆడపిల్లలకు ఆత్మవిశ్వాసం, భద్రత

**ప్రతి మహిళా కుంగ్ ఫు, కరాటే నేర్చుకోవాలి: మాజీ సైనికుడు భూషణ్ పటేల్ పిలుపు**





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 02:** నేటి సమాజంలో ఆయా రంగాలలో మహిళలూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, దేశాన్ని ఏలే స్థాయికి చేరుకున్నారు. కానీ, నేటికీ కొందరు మహిళలు తమను తాము రక్షించుకోలేని పరిస్థితి ఏర్పడిందని, అలాంటి సమస్యకు చెక్ పెట్టేందుకు కుంగ్ ఫు, కరాటే వంటి యుద్ధ కళలు ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ద్వారా తమను తాము రక్షించుకునే నైపుణ్యాన్ని అందిస్తాయని మాజీ సైనికుడు, బ్లాక్ బెల్ట్ గ్రహీత భూషణ్ పటేల్ అన్నారు. విపత్కర పరిస్థితులలో ధైర్యంగా వ్యవహరించి, తమను తాము రక్షించుకోవడంలో యుద్ధ విద్యలు కీలకంగా ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కళలలో శిక్షణ తీసుకోవడం ద్వారా మహిళలు కేవలం శారీరకంగానే కాక, మానసికంగా కూడా బలపడతారని, ఒత్తిడిని తగ్గించుకోవడం, ఏకాగ్రత ను పెంపొందించుకోవడం, మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం వంటి లక్షణాలు వృద్ధి చెందుతా యని తెలిపారు. ఇది ఆడపిల్లల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో వారి స్థాయిని పెంచడానికి కూడా దోహదపడుతుందని ఆయన అన్నారు. కావున ప్రతి తల్లిదండ్రులు తమ ఆడపిల్లలకు కుంగ్ ఫు నేర్పించి, వారిని శక్తివంతులుగా తయారయ్యేలా చూడాలని ఆయన కోరారు. ప్రతి మహిళా, ప్రతి ఆడపిల్ల కుంగ్ ఫు, కరాటే వంటి విద్యలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ అధ్వర్యంలో ఎంతోమంది ఈ కళను నేర్చుకొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఎన్నో పథకాలు సాధిం చారని, కావున మీరు కూడ నేర్చుకొని ఆత్మవిశ్వాసం తో దృడంగా ఉండాలని భూషణ్ పటేల్ కోరారు.

## ప్రగతి పంచెందుకు సిద్ధంగా ఉన్నా... ఓటుతో మా పక్షాన ఆశీర్వదించండి

**కుర్వ గూడ 5వ వార్డు అభ్యర్థిగా పానుగంటి ప్రవీణ్ కుమార్**



**తొలి అక్షరం/షాబాద్,డిసెంబర్ 02:** షాబాద్ మండలం కుర్వగూడ గ్రామ 5వ వార్డు అభ్యర్థిగా పానుగంటి ప్రవీణ్ కుమార్ ప్రజల ఆశీర్వాదం కోసం బరిలోకి దిగారు. పారదర్శక పాలన, నిష్కళంక సేవా ధ్యేయంతో ముందుకు వస్తున్నానని, గ్రామ ప్రజల సమస్యలను దగ్గరుండి చూసిన వ్యక్తినని ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, ప్రజల గడపకు భరోసా తీసుకురావడమే నా లక్ష్యం. మాట తప్పను%ొ% మడమ తిప్పను%ొ% పనితో చూపించే నాయకత్వం మా నైజం, అని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. బలహీన వర్గాలు, మహిళలు, యువత, వృద్ధులకు ఎవరి సమస్య అయినా సమానంగా పరిష్కరించే పాలన అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...గ్రామంలో అభివృద్ధి పని ఒకటి, ఓటుతో వచ్చే బాధ్యత ఒకటి.ఆ బాధ్యతను భుజాన వేసుకుని ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు.ప్రజల మనసు గెలుచుకున్న నాయకురాలు, సర్పంచ్ అభ్యర్థి బంగారం పల్లి వనితక్క నాయకత్వంలో అన్ని వర్గాలకు సమగ్ర న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.మార్పు కోసం కృషి చేద్దాం. అభివృద్ధి కోసం చేతులు కలిపి ముందుకు సాగుదాం.గ్రామ భవిష్యత్తు కోసం ప్రజల ఓటు మా పక్షాన నిలవాలని ప్రవీణ్ కుమార్ ప్రజలను ఆశీర్వదించమని కోరారు.

## యువత క్రీడల వైపు అడుగులు వేయాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**సోనియా గాంధీ షాద్ నగర్ టౌన్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ**

**చెస్ ప్రతిభకు వేదికగా సోనియా గాంధీ షాద్ నగర్ టౌన్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్**

**చెస్ క్రీడా ప్రియులు సద్వినియోగం చేసుకోవాలి**

**షాద్ నగర్ జర్నలిస్ట్, చెస్ మాస్టర్ వానరాసి జగన్**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 02:** యువత క్రీడల వైపు ఆసక్తిగా అడుగులు వేయాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. చెస్ మాస్టర్ వానరాసి జగన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించబడనున్న సోనియా గాంధీ షాద్ నగర్ టౌన్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ బ్రోచర్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా మీడియా ప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. యువత క్రీడల వైపు అడుగులు వేయడం అభినందనీయమని, ఇటువంటి టోర్నమెంట్‌లు యువ ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని అన్నారు. చెస్ క్రీడ మనసుకు మేలు చేసే క్రీడగా, యువతలో ఆలోచన శక్తిని పెంపొందించేదిగా గుర్తించారు. అదే సందర్భంలో చెస్ మాస్టర్ వానరాసి జగన్ మాట్లాడుతూ ...ఎమ్మెల్యే శంకర్ సహకారంతో సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని చెస్ టోర్నమెంట్‌ను నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. యువత క్రీడల అభివృద్ధికి ఎమ్మెల్యే అందిస్తున్న సహాయం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం అంతటా ఉన్న చెస్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విజేతలకు ట్రోఫీలు, మెమోలు, ప్రశంసపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఖాజా పాషా (కేపీ), గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం నియోజక వర్గ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, జిల్లా నాయకులు నర్సింహరెడ్డి, ఖాజా సోహెల్, పూర్ణ, శ్రీనివాస్, దిర్షిణం శంకర్, ఎస్.బి. బాలు, రమేష్, నరేందర్, రియాజ్, షకీల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనుభవమున్న మహిళ నేత

**• 8వ వార్డు అభ్యర్థిగా పనుగంటి పద్మమ్మ**



**తొలి అక్షరం/షాబాద్, డిసెంబర్ 02:** షాబాద్ మండలం కుర్వ గూడ 8వ వార్డు అభ్యర్థిగా పానుగంటి పద్మమ్మ బరిలోకి దిగారు. తనకున్న అనుభవ పరిజ్ఞానంతో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మార్గదర్శిగా మీ ముందుకు వచ్చాను. సాధారణ కుటుంబాల సమస్యల నుంచి మహిళల స్వాభిమాన పోరాటాల వరకు అన్నింటినీ ప్రత్యక్షంగా చూశానని, వాటికి పరిష్కారం చూపడమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. నాకు ఉన్న అనుభవం, పరిజ్ఞానం మీ కోసం మీ గడపకు చేరుకునే సేవే నా బాట అని పద్మమ్మ పేర్కొన్నారు. ప్రజలు నమ్మకం ఉంచితే 8వ వార్డు అభివృద్ధి దిశగా కొత్త అధ్యాయం ప్రారంభిస్తానని పద్మమ్మ ధీమా వ్యక్తం చేశారు. మీ ఆశలు నా బాధ్యత. మీ నమ్మకం నా బలమని ఆమె ప్రజలను ఓటుతో ఆశీర్వదించమని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ అభ్యర్థి వనితక్కను గెలిపించుకుందాం..అభివృద్ధిలో భాగస్వామ్యం దిశగా అడుగులు వేద్దాం అని పిలుపునిచ్చారు.

## మనది శ్రమజీవుల పార్టీ: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కాంగ్రెస్‌లో చేరిన అప్పారెడ్డి గూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 02:** మనది శ్రమజీవుల పార్టీ అని దొరల పార్టీ కాదని పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. స్థానిక ఎలక్షన్లో భాగంగా నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థి సంటి రమేష్ మరియు 5వ వార్డ్ అభ్యర్థి సంటి ఆనంద్, సంటి పోషయ్య, మంగళవారం స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని గ్రామాల్లో సంపూర్ణ అభివృద్ధి జరగాలి ప్రభుత్వ సహాయ సహకారాలు పొందాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకడం ఎంతో శ్రేయస్కరమని అన్నారు. దొరల పార్టీలలో కష్టజీవులకు పేదలకు ఒరిగేది ఏమీ లేదని వారు వారి కుటుంబాలు తప్ప పేద ప్రజల అభివృద్ధి చెందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం, అప్పారెడ్డి గూడ మాజీ ఉప సర్పంచ్ సీతారాం, అన్వర్, మాణిక్యం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆరోగ్య రంగంలో ఆశాల పాత్ర కీలకం

- తొర్రూరు ఏరియా ఆసుపత్రి

సూపరిటెంటెంట్ సుగుణాకర్ రాజు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 2:** గ్రామీణ ఆరోగ్య రంగంలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు.మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.మండల వైద్యాధికారి బి నందనాదేవితో కలిసి డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడారు.గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. హైరిస్క్ ఉంటే గుర్తించి తగిన వైద్యజాగ్రతలు తీసుకోవాలని సూ చించారు. సహజ ప్రసవాలు సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రసవాల సంఖ్య పెంచేలా, మాతా శిశు మరణాలు తగ్గించేలా ఆశా కార్యకర్తలు కృషి చేస్తున్నారని కొనియాడారు. టీబీ నిర్మూలన, టీకాల వితరణ, అసాంక్రమిక వ్యాధుల గుర్తింపు, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నియంత్రణ, మాతా శిశు సంరక్షణ తదితరాలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు ఆశా కార్యకర్తలే నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. సమావేశంలో డాక్టర్ కూచన మానస,ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కీలక అంశాలపై విస్తృత చర్చ


**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి**

**గాంధీ భవన్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశం.**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం**

**ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న నేతలు**





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 02:** తెలంగాణ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే దిశగా అందరూ కృషి చేయాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి తెలిపారు. మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశం జరిగింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్, తదితర నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నియమక పత్రాలు అందజేశారు. మహబూబ్ నగర్ జిల్లా నూతన డిసిసి అధ్యక్షులుగా ఎంపికైన సంజీవ్ ముదిరాజ్ అదేవిధంగా తదితర జిల్లాల నూతన డిసిసిలకు నియామక పత్రాలను లాంచనంగా అందజేశారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలకు టీపీసీసీ చీఫ్ దిశానిర్దేశం చేశారు. అలాగే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతం, ఏఐసీసీ కార్యక్రమాల అమలు, రాష్ట్రవ్యాప్త కాంగ్రెస్ కార్యక్రమాలు తదితర కీలక అంశాలపై విస్తృత చర్చ చేసినట్టు తెలిపారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీని గ్రామ-మండల స్థాయిలో మరింత బలపరుచుకునే ప్రణాళికలను ఈ సమావేశంలో ఖరారు చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు రూపొందించబోతున్నట్లు మిథున్ రెడ్డి తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో భాగంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు, పీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సంజీవ్ ముదిరాజ్, శివసేన రెడ్డి, కె ప్రశాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.


# ప్రజాహితమే.... నా అభిమతం

- మూడో వార్డు అభ్యర్థి పానుగంటి శివకుమార్



**తొలి అక్షరం/షాబాద్,డిసెంబర్ 02:** ప్రజాహితమే తన అభిమతమని మూడో వార్డు అభ్యర్థి పానుగంటి శివకుమార్ అన్నారు. షాబాద్ మండలం కుర్వ గూడ 3 వార్డు అభ్యర్థిగా బరిలోకి దిగానని ప్రజల కలలను సహకారం చేసేందుకు కట్టుబడి ఉన్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థి బంగారం పల్లి వనితక్కను గెలిపించుకుందాం.ప్రజాభిమానం కలిగిన నాయకురాలుగా అందరికీ సుపరిచితురాలు. సంక్షేమ ఫలాలు అందరికీ దక్కాలంటే వనితక్కను గెలిపించుకు ందాం. ఆమె పాలనతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కుర్వ గూడ 6వ వార్డు అభ్యర్థిగా దాదే సుమలత జంగయ్య



**తొలి అక్షరం/షాబాద్,డిసెంబర్ 02:** షాబాద్ మండలం కుర్వగూడ గ్రామంలో 6వ వార్డు సభ్యునిగా దాదే సుమలత జంగయ్య బరిలోకి దిగారు. గ్రామ ప్రజల సమస్యలను దగ్గరగా గమనిస్తూ, అభివృద్ధి అజెండాతో ముందుకు సాగాలనే ధృఢ నిశ్చయంతో ఎన్నికల రణభేరి మోగించారు.సుమలత మాట్లాడుతూ...వార్డు ప్రజల సంక్షేమమే నా లక్ష్యం. ప్రతి కుటుంబం అభివృద్ధిలో భాగస్వామి కావాలి. యువతకు అవకాశాలు, మహిళలకు ఆత్మస్థైర్యం, వృద్ధులకు శ్రేయస్సు అందించేందుకు కృషి చేస్తానని సంకల్పం ప్రకటించారు.స్థానిక నాయకులు, యువత, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు ఆమెకు మద్దతు ప్రకటిస్తూ..సేవే ధర్మంగా భావించే వ్యక్తి సుమలత. పల్లె కోసం ఆమె పనిచేస్తారుని అభిప్రాయం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలను ఆశీర్వచించాలని కోరుతూ, 6వ వార్డు అభ్యర్థి దాదే సుమలత జంగయ్య విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

**తొలి అక్షరం/చిట్యాల డిసెంబర్ 2 :** చిట్యాల మండలంలో 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి పర్యటించారు.చిట్యాల మండలంలోని జడల్ పేట గ్రామ పంచాయతిలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాలను నిశిత పరిశీలన చేయాలని సూచించారు.నామినేషన్ కేంద్రాలలో సౌకర్యాలు, నామినేషన్‌ల స్వీకరణ విధానాన్ని సమీక్షించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోలని అధికారులకు సూచించారు.



# కొందుర్గు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భీమారం మానయ్య



**సేవతో కదిలిన.... ప్రజా సేవకుడు**

**ఆశీర్వదించండి... అభివృద్ధికి పాటుపడతా...**

**తొలి అక్షరం/కొందుర్గు, డిసెంబర్ 02:** ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు మీ ముందుకు వచ్చానని, ప్రజాహితమే తన అభిమాతమని మానయ్య అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి ప్రజా ఆశీర్వాదంతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగానని స్పష్టం చేశారు.**ఇది అతని నేపథ్యం** కొందుర్గు గ్రామ ప్రజలకు సుపరిచితమైన పేరు భీమారం మానయ్య.పదవికంటే ప్రజాసేవకు ప్రాధాన్యం ఇచ్చిన ఈయన రాజకీయ జీవితం సుమారు పదేళ్లకు పైగానే ప్రజల మధ్య కొనసాగింది. ముందుగా ఐదు సంవత్సరాలు వార్డు మెంబర్‌గా, అనంతరం ఆరు సంవత్సరాలు ఎంపీటీసీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ గ్రామ ప్రజల సమస్యలకు దగ్గరగా నిలిచారు. ప్రజల అవసరాలు, బాధలు తెలుసుకొని వాటి పరిష్కారమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమ కాలంలో మానయ్య తన రాజకీయ ప్రవాసం టిడిపి నుండి ప్రారంభమైనా, రాష్ట్ర స్వప్నం సాకారం కావాలని సంకల్పంతో టిఆర్ఎస్ పార్టీలో చేరి ఉద్యమ పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఆ ఉద్యమ కాలం నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దాకా ఆయన పోరాటం ఆగకుండా సాగింది. కాలం మారినా, రాజకీయ సమీకరణాలు మారినా ప్రజల నడుమనే నిలబడి ప్రజల కోసం పనిచేసిన నేతగా ఆయన పేరు నిలిచింది.అనేక మంది నాయకులు ఎన్నికల సమయంలో పార్టీలను మారుస్తూ తమ లెక్కలు చూసుకున్నప్పటికీ, మానయ్య మాత్రం ప్రజలతో మమేకమై ఉన్నారు.గతంలో ఎంపీటీసీగా ఉన్న సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ విజయానికి అహర్నిశలు కృషి చేసి, విజయానికి తోడ్పడ్డాడు.ప్రజలు ఇప్పటికీ ఆయన సేవాస్ఫూర్తిని గుర్తు చేసుకుంటున్నారు.**ప్రజల నమ్మకానికి నిదర్శనం** ఎంపీటీసీగా పనిచేసిన కాలంలో కొందుర్గు గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. CC రోడ్ల నిర్మాణం,అంగన్వాడి భవనాల ఏర్పాటు,కాలువలు, డ్రైనేజ్ పనులు,పేదలకు పింఛన్లు,రేషన్ కార్డులు, అవసరమున్న కుటుంబాలకు పీడీ చాపర్లు, నివాస సహాయం వంటివి ఎన్నో సామాజిక సేవలు చేసిన ఘనత మానయ్యది.పదవి ఉన్నా, లేకున్నా ప్రజల్లో కలిసిపోతూ పనిచేయటం మానయ్యకు ఆయన ప్రత్యేకత. మనం ఉన్నది ప్రజల కోసమే, ప్రజల ఆనందమే నాయకత్వానికి అర్థం అని ఆయన తరచూ చెబుతుంటారు. అందుకే గ్రామ పెద్దలు ఆయనను ప్రజలకు నచ్చిన నాయకుడిగా అభివర్ణిస్తున్నారు. గ్రామానికి మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే అతని నాయకత్వం అవసరమని, ప్రజల కలల స్వప్నాలను నెరవేర్చాలంటే



మానయ్య పాలన రావాలని, దానికి మీ ఓటుతో మద్దతు తెలపాలని అభ్యర్థించారు.పంచాయతీ కార్యాలయం సదుపాయాల అభివృద్ధి, పొదుపు సంఘాలకు మద్దతు, గ్రామ రోడ్ల విస్తరణ, యువతకు ఉపాధి అవకాశం వంటివి అమలులోకి రావడానికి ప్రభుత్వ నిధులు అవసరం.ఆ నిధులను తెచ్చి పనుల్లో మార్పును తీసుకురాగల సామర్థ్యం ఉన్న నాయకుడు మానయ్యే అని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.ఈసారి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తున్న నేపథ్యంలో భీమారం మానయ్య సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారు. పదవికే కాక, గ్రామ భవిష్యత్తుకే తన ప్రతిజ్ఞను అర్పిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. మీ ఆశీర్వాదంతో సర్పంచ్ గా గెలిపిస్తే... కొందుర్గును అభివృద్ధి గ్రామంగా తీర్చిదిద్దుతాను. ప్రభుత్వం వద్ద నిధులు తెప్పించి మొదటి రోజు నుంచే పనులు ప్రారంభిస్తానని భీమారం మానయ్య నిశ్చయంగా పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి కోసం కలిసి ముందుకు సాగుదామని కార్యకర్తలు పిలుపునిస్తున్నారు.

# ముగిసిన రెండో విడత నామినేషన్ల స్వీకరణ



- **31 సర్పంచ్ స్థానాలకు, 276 వార్డులకు నామినేషన్లు దాఖలు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 2** రెండో విడత పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ముగిసింది.మండలంలోని చింతలపల్లి,మాటేడు, హరిపిరాల,వెంకటాపురం,అమ్మాపురం, వెలికట్ట, చర్లపాలెం, గుర్తూరు, మడిపల్లి,నాంచారి మడూరు గ్రామాల్లో అధికారులు నామినేషన్లు స్వీకరించారు.చివరి రోజు 31 గ్రామ సర్పంచ్ స్థానాలకు, 276 వార్డు స్థానాలకు గాను పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్లు వేసిన వారిలో ఈదుల నాయక్,వెలికట్ట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా బందు వెంకన్న,కంటయపాలెం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా మోకాటి సుజాత వెంకన్న లతోపాటు తదితర గ్రామాల నుంచి పలువురు నామినేషన్లు దాఖలు చేశారు.ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్లు సమర్పించారు.డిసెంబర్ 3న నామినేషన్ల పరిశీలన ఉంటుంది.డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంది. డిసెంబర్ 6 న పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారు. డిసెంబర్ 14న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ఉంటుందని,అదేరోజు మధ్యాహ్నం ఓట్లు లెక్కించి వార్డు సభ్యులు,సర్పంచి ఫలితాలు వెల్లడిస్తామని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు.చివరి రోజు నామినేషన్ కేంద్రాలకు ఆయా పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో నామినేషన్ వేసేందుకు తరలివచ్చారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



కుంట తండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ రజిని వెంకన్న,పెద మంగ్యా తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా జాటోత్ రవి



# ఉత్తమ పౌరులుగా ఎదగండి

● విద్యార్థులకు ఎమ్మెల్సీ సురభి వాణీదేవి పిలుపు ● పి.వి. గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు పి.వి. ప్రభాకర్ రావు ● మహిళలు ఆత్మవిశ్వాసంతో రాణించాలి
● వంగర డా.రంగారావు గురుకులాన్ని సందర్శించిన పి.వి వారసులు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),డిసెంబర్2:** భారతమాజీ ప్రధాని స్వర్గీయ పి.వి నరసింహారావు కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో నెలకొల్పిన డా.రంగారావు స్మారక బాలికల గురుకుల పాఠశాల మహోన్నతమైన ఆశయం కోసం స్థాపించబడిందని ఆమె పేర్కొన్నారు. వంగర పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం డా. రంగారావు స్మారక ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్సీ వాణీదేవి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె పదో తరగతి, ఇంటర్ విద్యార్థులతో ముచ్చటించారు. **మహిళలు ఆత్మవిశ్వాసంతో రాణించాలి:** తల్లిదండ్రులకు దూరంగా చిన్ననాటి నుండే ఆశ్రమ విద్యను పొందే అవకాశం ఈ పాఠశాలలో లభిస్తుందని, ఇక్కడ చదివే ప్రతి విద్యార్థి వంగర పేరు నిలపాలని ఆమె కోరారు. దేశంలో అనేక రంగాలలో మహిళలు స్వశక్తితో రాణిస్తున్నారని, దీనికి ముఖ్య కారణం మహిళల్లో ఉండే ఆత్మవిశ్వాసమేనని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఏ సమస్యనైనా ముందు స్నేహితులతో చర్చించడం, తల్లిదండ్రులతో పంచుకోవడం, ఉపాధ్యాయుల సహాయంతో అధిగమించేందుకు చొరవ చూపాలని సూచించారు. చిన్న విషయాలకు ఒత్తిడికి గురికాకుండా ఉండాలని కోరారు. పి.వి. నరసింహారావు, డా. పి.వి. రంగారావులకు ఎన్ని సమస్యలు ఉన్నా, సమయోచిత బుద్ధిని ప్రదర్శించి మహోన్నతమైన వ్యక్తులుగా నిలిచారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. **ఉచిత విద్యకు హామీ, సైన్స్ ల్యాబ్‌కు టేబుల్స్ మంజూరు:** డా. రంగారావు గురుకుల పాఠశాలలలో ఇంటర్ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన బాలికలకు తమ యాజమాన్యంలోని సురభి ఎడ్యుకేషనల్ సంస్థలో ఫైన్ ఆర్ట్స్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ కళాశాలలో అవకాశం ఇస్తామని ఎమ్మెల్సీ వాణీదేవి హామీ ఇచ్చారు. పి.వి. కుమారుడు, పి.వి. గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు పి.వి. ప్రభాకర్ రావు మాట్లాడుతూ..పేద ప్రజలకు ఉచిత విద్య అందాలనే సంకల్పంతో పి.వి. నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సర్వేల్ (నల్గొండ) జిల్లాలో మొట్టమొదటి ఆశ్రమ పాఠశాల ప్రారంభించారని గుర్తు చేశారు. అనేక మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో చదివి దేశంలో వివిధ హోదాల్లో స్థిరపడ్డారని తెలిపారు. వంగర ఆశ్రమ పాఠశాల ఏర్పాటు కోసం, శాశ్వత భవనాల నిర్మాణం కోసం తమ సోదరులు డా. పి.వి. రంగారావు స్వంత భూమిని అందించారని గుర్తు చేశారు. సుదీర్ఘ చరిత్ర గల వంగర ఆశ్రమ పాఠశాల పేరును నిలిపే దిశగా విద్యార్థులు కృషి చేయాలని, మానసిక ఒత్తిడిని జయించడానికి ధ్యానం ముఖ్యమైన మార్గమని, దానిని ఆచరణలో తీసుకోవాలని ప్రభాకర్ రావు కోరారు. ఆశ్రమ పాఠశాల యాజమాన్యం విన్నవించిన సమస్యల పరిష్కారం కొరకు చొరవ చూపుతామని హామీ ఇవ్వడమే కాకుండా, తక్షణ అవసరాల కోసం సైన్స్ ల్యాబ్‌కు అవసరమయ్యే టేబుల్స్‌ను అందించడానికి హామీ ఇచ్చారు. పి.వి. మదన్ మోహన్ మాట్లాడుతూ...ఎన్ని సమస్యలున్నా ధైర్యం అనే ఆయుధంతో ముందుకు వెళ్లాలని, అధైర్యం వల్ల ఏ కార్యం సాధించలేమని అన్నారు. సమస్యలు ఇతరులతో పంచుకోవడం వల్ల ఒత్తిడికి దూరమవుతామని తెలిపారు. పి.వి. శరత్ బాబు వంగర గ్రామానికి మంచి చరిత్ర ఉందని, దాన్ని కాపాడే దిశగా విద్యార్థులు కృషి చేయాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్రజ్ సుల్తానా మాట్లాడుతూ... తల్లిదండ్రులకు దూరంగా ఉండి తమపై నమ్మకంతో చదివే విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయురాలు భార్గవి, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తనిఖీలు

● ఆరోగ్య మహిళా క్లినిక్, కిషోర్ రక్ష ప్రోగ్రామ్‌పై సూచనలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),డిసెంబర్2:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మంగళవారం ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో జరుగుతున్న ఆరోగ్య మహిళా క్లినిక్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులు నిర్వహిస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలించారు.చేరుకోవలసిన లక్ష్యాల గురించి ఉద్యోగులకు మార్గనిర్దేశం చేశారు.ఆరోగ్య మహిళా క్లినిక్‌ల ద్వారా మహిళలందరికీ ఉచితంగా పరీక్షలు, చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్లినిక్‌ల ద్వారా మహిళలందరూ సరియైన వైద్య సేవలు పొందాలని సూచించారు. **కిషోర్ రక్ష ప్రోగ్రామ్‌పై ప్రత్యేక దృష్టి:** అనంతరం, జిల్లా వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట పరిధిలోని మైనార్టీ స్కూల్ నరసంపేటలో నిర్వహిస్తున్న కిషోర్ రక్ష ప్రోగ్రామ్‌ను పరిశీలించారు. **స్క్రీనింగ్ పద్ధతులు:** విద్యార్థినీ విద్యార్థులకు అందిస్తున్న స్క్రీనింగ్ పద్ధతులను వివరిస్తూ, ఎలాంటి వ్యాధి లక్షణాలున్నా తగిన పరీక్షలు, చికిత్సలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. **రెఫరల్:** అందుబాటులో లేని వైద్యం కోసం ఉన్నత స్థాయి ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేయాలని సూచించారు. **పౌష్టికాహారం:** విద్యార్థులకు అందిస్తున్న మెనూను పరిశీలించిన డాక్టర్ సాంబశివరావు, పౌష్టిక ఆహారం లభించే పదార్థాలను ఎక్కువ మోతాదులో అందించాలని సూచించారు. విద్యార్థులలో ఎలాంటి రక్తహీనత, బలహీనత లేకుండా చూడాలని ఆదేశించారు. **పరిశుభ్రత:** పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ వసతి గృహ పరిధిలోని పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. **భవిష్యత్ పౌరుల నిర్మాణ బాధ్యత:** కిషోర్ రక్షా కార్యక్రమం ద్వారా విద్యార్థులకు శారీరక, మానసిక, సామాజిక అంశాలపై మంచి దృక్పథం కల్పించి, వారిని మంచి పౌరులుగా తయారు చేసే బాధ్యత అందరిపైనా ఉందని డాక్టర్ బి. సాంబశివరావు స్పష్టం చేశారు.కాబట్టి ప్రతి ఒక్క ఉద్యోగి తమ ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం, బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది, మైనార్టీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలకు ఫుల్‌స్టాప్ పెట్టండి

- ప్రతి ఇంటికీ సైబర్ జాగ్రత్తలు తప్పనిసరి
- మోసపోతే వెంటనే 1930కి కాల్ చేయండి
- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్ 'ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్' కార్యక్రమం ప్రారంభం
- ఆరు వారాలపాటు విస్తృత అవగాహన డ్రైవ్











**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),డిసెంబర్2:** తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాల నియంత్రణ, ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్ ఆరు వారాల అవగాహన కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది.ఇందులో డిజిపి సూచనల మేరకు రాష్ట్రంలోని అన్ని పోలీస్ యూనిట్లు పాల్గొన్నాయి. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్ ముఖ్యఅతిథిగా హాజరై, సైబర్ అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన విద్యార్థులు, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. **ప్రతి ఇంటికీ సైబర్ జాగ్రత్తలు తప్పనిసరి:** ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ... సైబర్ నేరాలు రోజురోజుకు కొత్త పద్ధతులతో పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి ఇంటికీ, ప్రతి విద్యార్థికీ, ప్రతి ఉద్యోగికీ సైబర్ జాగ్రత్తలు తప్పనిసరి అని ఉద్ఘాటించారు.ఈ 6 వారాల రాష్ట్రవ్యాప్త కార్యక్రమం ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, మహబూబాబాద్ జిల్లా కూడా ఈ డ్రైవ్‌ను అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తుందని తెలిపారు. ఎస్పీ ప్రజలను హెచ్చరిస్తూ ఒక చిన్న క్లిక్, ఒక చిన్న నమ్మకం మనుషులను లక్షలు కోట్లు కోల్పోవడానికి దారి తీస్తోంది.అందుకే తెలియని లింక్స్, తెలియని కాల్స్, తెలియని అప్లికేషన్స్, నేరగాళ్ల వల అని ప్రజలు తప్పకుండా గుర్తుంచుకోవాలి అని స్పష్టం చేశారు. **6 వారాల క్యాంపెయిన్ థీమ్స్:** ఈ ఆరు వారాల డ్రైవ్‌లో వివిధ సైబర్ నేరాలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. 1వ వారం: సైబర్ సారథి 1930 (హెల్ప్‌లైన్, గోల్డెన్ అవర్) 2వ వారం: స్కాం సే బాచో (డిజిటల్ అరెస్టులు, సెక్స్టార్షన్) 3వ వారం: పైసా పీలం (ఇన్వెస్ట్‌మెంట్, జాబ్ ఫ్రాడ్, లోన్ యాప్ మోసాలు) 4వ వారం: హర్ స్క్రీన్ సురక్షిత్ (హ్యాకింగ్, ర్యాన్సమ్‌వేర్) 5వ వారం: మేర లాగిన్ మేర రూల్ (ఐడెంటిటీ థెఫ్ట్, ఓటీపీ/కేవైసీ మోసాలు) 6వ వారం: విమెన్,చైల్డ్ సేఫ్టీ (డేటింగ్ యాప్ ట్రాపింగ్, సైబర్ బులీయింగ్) **అవగాహన కోసం ప్రత్యేక చర్యలు:** ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లలో మాస్ అవగాహన కల్పించడం. స్కూల్స్, కాలేజీలలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం.షార్ట్ వీడియోలు, సోషల్ మీడియా క్యాంపెయిన్లు, జింగిల్స్ ద్వారా ప్రచారం చేయడం.విద్యార్థుల కోసం పోస్టర్/మ్యూరల్ పోటీలు నిర్వహించడం.క్యూఆర్ ఆధారిత అవగాహన పోస్టర్ల ఏర్పాటు రియల్ టైమ్ సైబర్ మానిటరింగ్,రాపిడ్ యాక్షన్ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం. **మోసపోతే వెంటనే 1930కి కాల్ చేయండి:** సైబర్ మోసానికి గురైన వెంటనే తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ స్పష్టతనిచ్చారు: 1930 హెల్ప్‌లైన్‌కి వెంటనే కాల్ చెయ్యాలి. (దీనిని గోల్డెన్ అవర్‌గా పరిగణిస్తారు, ఈ సమయంలో డబ్బును బ్లాక్ చేసే అవకాశం ఎక్కువ). అదే సమయంలో, www.cybercrime.gov.in లోని ఎన్సిఆర్పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. ఎన్సిఆర్పి లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీసులు మరియు బ్యాంక్ టీమ్‌లు వెంటనే పనిచేయడం ప్రారంభిస్తాయని ఆయన తెలిపారు.ఏ అనుమానాస్పద లింక్, మెసేజ్, కాల్ నమ్మకండి. మోసపోతే వెంటనే 1930కి కాల్ చేసి, ఎన్సిఆర్పి లో ఫిర్యాదు చేయండి. మీ జాగ్రత్తే మీ భద్రత అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ మోసాలకు 'ఫుల్ స్టాప్' పెట్టడానికి మహబూబాబాద్ పోలీస్ సిద్ధంగా ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు,గంద్రతి మోహన్, సీఐ మహేందర్ రెడ్డి, ఎస్.ఐ కరుణాకర్, మెడికల్ కాలేజ్ విద్యార్థులు,ఎన్సీసీ కాడేట్స్, భరోసా, కళాబృందం సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థి బరిలో దగ్గుల...

● బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి



**తొలి అక్షరం/తల్లాడ, డిసెంబర్ 02 :** మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి అన్నారు. ఈనెల 4 న తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీకి కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచుకు నామినేషన్ వేసేందుకు సిద్ధమైనారు . ఎన్నో సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు క్రమం తప్పకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పెద్దలనుంచి మహోన్నతమైన పేరు ప్రఖ్యాతులు సాధించిన నాయకుడు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు టిపిసిసి జనరల్ సెక్రటరీ మట్టా రాగమయి దయానంద్ గెలుపు పాత్రలో ప్రత్యేకమైన కృషి చేశారు. ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి ఎంపీటీసీగా గెలిచి ప్రజల మనసును గెలుచుకున్న వ్యక్తి. తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి దగ్గుల రఘుపతి రెడ్డి పేరు ప్రపోజల్లో ఉండగానే పలువురు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి ముందుగానే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# ఆర్‌బీఐ క్రెడిట్ స్కోర్ సంస్కరణలు

- పారదర్శకతకు, న్యాయమైన రుణవ్యవస్థకు బలమైన అడుగు
- సామాజిక సంస్కర్త, ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు,మీరా సంగీత మండలి అధ్యక్షుడు, ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియాపింగళి వెంకటేశ్వరరావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),డిసెంబర్2:** భారతదేశంలో డిజిటల్ రుణాల పెరుగుదల వేగంగా సాగుతున్న నేపథ్యంలో ఆర్థిక వ్యవస్థలో కచ్చితమైన సమాచారం, పారదర్శకత, రుణగ్రాహకుల రక్షణ కీలకంగా మారాయి అని సామాజిక సంస్కర్త, ఆర్థిక,రాజకీయ విశ్లేషకుడు,మీరా సంగీత మండలి అధ్యక్షుడు,ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.. ప్రస్తుతం క్రెడిట్ స్కోర్లు కేవలం రుణాలకే కాక వడ్డీరేట్లు, ఇన్సూరెన్స్ ప్రీమియాలు,అద్దె ఒప్పందాలకు సైతం ప్రభావం చూపుతున్నాయి అని అన్నారు. ఈ నేపథ్యంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలు పాత సమస్యలను సరిచేసి ఆర్థిక వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నాయి.తప్పుడు రిపోర్టింగ్, ఆలస్యమైన అప్‌డేట్లు, స్పష్టత లేని ఫిర్యాదు విధానాలు వంటి సమస్యలను సరిచేయడానికి ఈ కొత్త మార్గదర్శకాలు కీలక బాధ్యతను రుణదాతలు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీల పై ఉంచుతున్నాయి. **వారానికి ఒకసారి క్రెడిట్ రిపోర్ట్ అప్‌డేట్లు:** వచ్చే ఏప్రిల్ 1 నుంచి వ్యవస్థలో ఒక కీలక మార్పు రానుంది. అన్ని సిఐసి లు ప్రతి నెలలో 7,14,21,28 తేదీల్లో అంటే వారానికి ఒకసారి క్రెడిట్ సమాచారాన్ని తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి.ఇది ఇప్పటి 15 రోజుల చక్రం కంటే భారీ మార్పు. **దీంతో క్రింది సమాచారం త్వరగా క్రెడిట్ రిపోర్ట్‌లో ప్రతిబింబిస్తుంది:** రుణ ఖాతా (లేదా క్రెడిట్ కార్డు) మూసివేత. కొత్త రుణాల ప్రారంభం. క్రెడిట్ స్టేటస్ మార్పులు. రుణ అప్లికేషన్ల ముందర స్కోర్‌ను మెరుగుపరుచుకోవాలని చూసే వారికి ఇది పెద్ద ఉపశమనం. **కస్టమర్ అనుమతి లేకుండా రిపోర్ట్ యాక్సెస్ నిషేధం:** ఆర్బీఐ తీసుకున్న మరో ముఖ్యమైన నిర్ణయం ఏమిటంటే కస్టమర్ స్పష్టమైన అనుమతి ఇచ్చినప్పుడు మాత్రమే క్రెడిట్ రిపోర్ట్‌ను యాక్సెస్ చేయాలి. ఇది ఆర్థిక గోప్యతను కాపాడుతుంది. స్కోర్‌ను దెబ్బతీసే అవసరంలేని 'ఇన్క్వైరీస్' ను కూడా తగ్గిస్తుంది. అదనంగా, తప్పు రిపోర్టింగ్, నిర్లక్ష్యంగా డేటా నిర్వహణపై రుణదాతలు, క్రెడిట్ బ్యూరోలపై కఠిన శిక్షలు విధించబడతాయి. దీనివల్ల వ్యవస్థలో కేవలం నిర్ధారిత, సరైన సమాచారం మాత్రమే ఉండేలా చూస్తారు. **రుణ మూసివేత:** అదే రోజు రిపోర్టింగ్ తప్పనిసరి బ్యాంకులు రుణం లేదా క్రెడిట్ కార్డ్‌ను మూసివేసిన అదే రోజు సిఐసి లకు నివేదించాలి అని ఆర్బీఐ ఆదేశించింది. ఇదివరకు ఈ అప్‌డేట్‌లో రోజులు, కొన్ని సందర్భాల్లో వారాల పాటు ఆలస్యం జరిగేది. ఈ నియమం లక్షలాది రుణగ్రాహకులకు కొత్త రుణాలను త్వరగా పొందడంలో, ముఖ్యంగా "నో డ్యూస్" సర్టిఫికెట్ ఉన్నప్పటికీ స్కోర్ అప్‌డేట్ కోసం ఎదురుచూసే వారికి పెద్ద సౌలభ్యం కల్పిస్తుంది. **బాధ్యతగల రుణగ్రాహకులకు లాభాలు:** తప్పులేని డేటా, వేగమైన అప్‌డేట్లు అందుబాటులో ఉండటంతో: మంచి రీపేమెంట్ చరిత్ర ఉన్నవారికి, మంచి క్రెడిట్ స్కోర్లు ఉన్నవారికి బ్యాంకులు మరింత మంచి వడ్డీరేట్లు మరియు అనుకూల రుణ నిబంధనలు అందించగలవు. ఇది బాధ్యతగల ఆర్థిక ప్రవర్తనకు ప్రోత్సాహం ఇస్తుంది. **మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరుచుకోండి:** ప్రతి వ్యక్తి సంవత్సరానికి ఒకసారి ఉచితంగా సిబిల్లు వంటి క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీల వెబ్‌సైట్లలో తన క్రెడిట్ రిపోర్ట్‌ను చూడవచ్చు.గూగుల్ పే వంటి అనేక డిజిటల్ ప్లాట్‌ఫార్ములు కూడా తరచూ ఉచితంగా స్కోర్ చూసుకునే సౌకర్యం ఇస్తున్నాయి. క్రెడిట్ స్కోర్ రేంజ్ (300–900): 750–900: అద్భుతం (ఉత్తమ రేట్లు లభించే అవకాశం) 650–750: మంచి 550–650: సగటు 300–550: తక్కువ / ప్రమాదాత్మకంస్కోర్ మెరుగుపరుచుకోవాలంటే: సమయానికి రీపేమెంట్లు చేయడం, క్రెడిట్ వినియోగాన్ని పరిమితం చేయడం, అవసరం లేని రుణాలను తీసుకోకపోవడం ముఖ్యం.క్రెడిట్ సమాచారంలో ఖచ్చితత్వం, పారదర్శకత, న్యాయతను బలపరిచే దిశగా ఆర్బీఐ తీసుకొచ్చిన ఈ కొత్త మార్గదర్శకాలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సంస్కరణలు. ఇవి భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రెడిట్ వ్యవస్థకు బలమైన పునాది వేస్తాయి అని సామాజిక సంస్కర్త, ఆర్థిక,రాజకీయ విశ్లేషకుడు పింగళి వెంకటేశ్వరరావు అన్నారు.



# వన్డేలలో అత్యధిక సిక్సర్లు కొట్టి ప్రపంచ రికార్డు




టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ ఇప్పుడు వన్డే ఇంటర్నేషనల్స్ లో చరిత్రలో అరుదైన ఘనత సాధించాడు. 50 ఓవర్ల ఫార్మాట్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. రోకో వన్డే కెరీర్ ఏంటని ప్రశ్నించే వారికి దిగ్గజాలు వారి బ్యాటుతోనే సమాధానం చెబుతున్నారు. కుర్రాళ్ల కంటే వేగంగా, నిలకడగా పరుగులు సాధిస్తున్నారు. క్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ఈ ఘనత సాధించాడు. 19.4వ బంతిని రోహిత్ సిక్సర్ కొట్టాడు. మార్కో జాన్సన్ వేసిన బంతిని సిక్సర్ గా మలచడంతో ఇది రోహిత్ కెరీర్ లో 352వ సిక్స్. తద్వారా షాహిద్ ఆఫ్రిది రికార్డును బద్దలుకొడుతూ భారత ఓపెనర్ సిక్సర్ల కింగ్ గా మారాడు. అభిమానులు ముద్దుగా పిలుచుకునే 'హిట్‌మన్' తొలి వన్డేలో సఫారీ బౌలర్ మార్కో జాన్సెన్‌పై తన 352వ సిక్స్ కొట్టాడు. ఇటీవల జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత బ్యాటింగ్ లైనప్‌ను బాగా ఇబ్బంది పెట్టిన జాన్సెన్ బౌలింగ్ లో బౌండరీ దాటించి వన్డే చరిత్రలో అరుదైన బ్యాటర్ అయ్యాడు. సుబ్రాయెన్ బౌలింగ్ లో రోహిత్ వరుసగా రెండో సిక్సర్ కొట్టాడు. దాంతో రోహిత్ ఇప్పుడు వన్డేల్లో అత్యధిక సిక్సర్లు బాదిన అఫ్రిది రికార్డును సమం చేశాడు. డీప్ మిడ్-వికెట్ వైపు నెయిల్ స్లాగ్-స్వీప్‌తో సిక్సర్ బాదేశాడు. బ్రాయెన్ బౌలింగ్ లో ఓవర్ తొలి బంతిని రోహిత్ సిక్సర్ గా మలిచాడు. ఆఫ్ స్టంప్ నుండి బాగా దూరంగా వెళ్తున్న బంతిని రోహిత్ స్లాగ్-స్వీప్‌లోకి చేరుకుని మిడ్ వికెట్ మీదుగా సిక్స్ కొట్టాడు. వన్డేల్లో రోహిత్ కిది 350వ సిక్స్. ఈ మ్యాచులో హిట్ మ్యాన్ తన ఫాం కొనసాగించాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన చివరి రెండు వన్డేలో కీలక ఇన్నింగ్సులు ఆడిన రోహిత్ దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలోనూ వరుస హాఫ్ సెంచరీతో రాణించాడు. కేవలం 43 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన రోహిత్ శర్మ స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో ఔటయ్యాడు. మార్కో జాన్సెన్ బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. 51 బంతుల్లో 57 పరుగులు చేసి రెండో వికెట్ రూపంలో హిట్ మ్యాన్ నిష్క్రమించాడు. అయితే కోహ్లీతో కలిసి రెండో వికెట్ కు శతక (136 పరుగుల) భాగస్వామ్యం నెలకొల్పాడు.

# రెండో వన్డేకు అంతా రెడీ



## మళ్లీ రో-కోపైనే అందరి కళ్లు!
## మరో ఆసక్తికర పోరుకు సిద్ధం
## నేడు రాయ్‌పూర్ వేదికగా రెండో వన్డే

సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. నేడు రాయ్‌పూర్ వేదికగా జరిగే రెండో వన్డేలో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి వన్డే తరహాలోనే రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. తద్వారా ఆఖరి మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే యోచనలో ఉంది. మరోవైపు తొలి వన్డేలో తృటిలో విజయాన్ని చేజార్చుకున్న సౌతాఫ్రికా.. రెండో మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టదలతో ఉంది. తొలి మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీతో చెలరేగడం.. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో అప్‌కమింగ్ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఇరు జట్లు రాయ్‌పూర్ చేరుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాయి. అయితే తొలి వన్డేలో రిషభ్ పంత్‌ను పక్కనపెట్టి రుతురాజ్ గైక్వాడ్‌ను ఆడించడం విమర్శలకు దారి తీసింది. ఈ అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను దేశవాళీ క్రికెట్ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు. అయితే రుతురాజ్ గైక్వాడ్‌కు మరో అవకాశం ఇస్తారా లేక రిషభ్ పంత్‌ను తుది జట్టులోకి తీసుకొస్తారా అనేది చూడాలి. ఒకవేళ పంత్‌ను ఆడించాలనుకుంటే రుతురాజ్ బెంచ్‌కు పరిమితమవుతాడు. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టును మార్చే అవకాశాలు లేవు. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ బరిలోకి దిగనున్నారు. తొలి వన్డేలో యశస్వి జైస్వాల్ నిరాశపర్చాడు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో అతనికి వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను సత్తా చాటాలి. మరోవైపు రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఫస్ట్ డౌన్‌లో విరాట్ కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. తొలి వన్డేలో అద్భుత శతకంతో కోహ్లీ రెట్టించిన ఉత్సాహంతో ఉన్నాడు. నాలుగో స్థానంలో రుతురాజ్ గైక్వాడ్, రిషభ్ పంత్‌ల్లో ఒకరు బరిలోకి దిగనున్నారు. వాషింగ్టన్ సుందర్ ఐదో స్థానంలో ఆడనుండగా.. కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. సుందర్ విఫలమైనా.. రాహుల్ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఏడో స్థానంలో జడేజా దూకుడుగా ఆడి విలువైన పరుగులు జోడించాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణలు పేసర్లుగా కొనసాగనున్నారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డితో పాటు ధ్రువ్ జురెల్, తిలక్ వర్మకు నిరాశే ఎదురవ్వనుంది. ఆల్‌రౌండర్ కోటాలో ఆడాల్సిన నితీష్ కుమార్ రెడ్డి పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతుండటంతో పక్కనపెట్టేసారు. అతని స్థానంలో హర్షిత్ రాణాను ఆడిస్తున్నారు. హర్షిత్ రాణా తొలి వన్డేలో 3 వికెట్లతో సత్తా చాటాడు. అయితే రాంచీ వన్డేలో 349 స్కోర్ చేసినా, భారత్ అతి కష్టంమీద నెగ్గిందనడంలో సందేహం లేదు. భారీ ఛేదనలో సౌతాఫ్రికా ఇన్నింగ్స్ ప్రారంభంలోనే 3 కీలక వికెట్లు కోల్పోయినా, మ్యాచ్ అక్కడదాకా వచ్చిందంటే మన బౌలింగ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాయ్‌పుర్ పిచ్ స్పిన్నర్లతోపాటు పేసర్లకు కూడా అనుకూలమే. హర్షిత్ రాణా, అర్షదీప్, కుల్దీప్ వికెట్లు తీసినా భారీగా పరుగులు ఇచ్చుకున్నారు. తొలి మ్యాచ్‌లో నుంచి పాఠాలు నేర్చుకొని, అవి రిపీట్ కాకుండా చూడాల్సిన బాధ్యత బౌలర్లదే. ప్రత్యర్థి సౌతాఫ్రికా రాంచీ మ్యాచ్‌లో ఓడినా, వాళ్లు పోరాడిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ఓవైపు వికెట్లు పడుతున్నా ఆఖరు బ్యాటర్ దాకా పోరాడారు. ఆ రోజు టార్గెట్ ఓ 30 పరుగులు తక్కువ ఉంటే ఫలితం మారేదేమో! ఇక తొలి వన్డేలో ఓటమితో సౌతాఫ్రికా, రెండో మ్యాచ్‌కు మరింత సన్నద్ధంగా తిరిగి వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. బార్ట్‌మాన్, సుబ్రయన్, బర్గర్ బౌలింగ్‌లో కీలకం కానుండగా, మార్‌క్రమ్, డికాక్, రికెల్‌టన్, టోనీ జార్జిలతో సౌతాఫ్రికా బలంగా కనిపిస్తుంది. ఇక ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్ ఆ జట్టుకు అతిపెద్ద బలంగా ఉన్నాడు. అతడిని ఎదుర్కోవడం భారత్‌కు పెద్ద సవాల్ కానుంది. రాయ్‌పూర్ పిచ్ బ్యాలెన్స్‌గా ఉంటుంది. తొలి మ్యాచ్‌లాగానే ఇందులోనూ భారీ స్కోర్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. స్పిన్నర్లు, పేసర్లు ఇద్దరూ ఈ పిచ్‌పై ప్రభావం చూపుతారు. భారత్‌లోని అతిపెద్ద మైదానాలలో రాయ్‌పుర్ స్టేడియం ఒకటి. బౌండరీ లైన్లు చాలా దూరంగా ఉంటాయి. సౌతాఫ్రికాతో తొలి వన్డే తుది జట్టు(అంచనా)రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్/రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్, కేఎల్ రాహుల్(కెప్టెన్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా. రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్(కెప్టెన్), కీపర్, రిషభ్ పంత్ (కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్.

# అర్జున్ టెండూల్కర్ ఆల్ రౌండర్ షో




క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఆల్-రౌండర్‌గా తన ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు. దేశీయ టీ20 టోర్నమెంట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గోవా జట్టు తరఫున ఆడుతున్న అర్జున్, మధ్యప్రదేశ్‌పై జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బౌలర్ పవర్‌ప్లేలో అద్భుతమైన స్పెల్‌తో కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును కట్టడి చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడు. గోవా జట్టు ఈ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అర్జున్ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఈ సీజన్‌లో గోవా తమ రెండో విజయాన్ని నమోదు చేసింది. మధ్యప్రదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 170 పరుగులు చేసింది. కానీ అర్జున్ టెండూల్కర్ పవర్‌ప్లేలో వేసిన కీలకమైన స్పెల్ కారణంగా వారు మరింత పెద్ద స్కోరు చేయలేకపోయారు. గోవా తరఫున తొలి ఓవర్‌ను వేసిన అర్జున్, ఐదో బంతికే శివాంగ్ కుమార్ను డకౌట్ చేసి ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాతి ఓవర్‌లోనే మరో కీలక వికెట్ అంకుష్ సింగ్ను కూడా అవుట్ చేశాడు. చివరి ఓవర్లలో కొంచెం ఎక్కువ పరుగులు ఇచ్చినా, అతను వెంకటేష్ అయ్యర్‌ను కేవలం 6 పరుగులకే అవుట్ చేసి తన మూడో వికెట్‌ను సాధించాడు. ఈ మ్యాచ్‌లో గోవా తరఫున బెస్ట్ బౌలింగ్ పర్ఫామెన్స్ (3 వికెట్లు) చేసింది అర్జున్ టెండూల్కరే. మధ్యప్రదేశ్ తరఫున హర్‌ప్రీత్ సింగ్ అజేయంగా 80 పరుగులు చేయగా, కెప్టెన్ రజత్ పాటిదార్ 29 పరుగులు, ఆఖర్లో అంకిత్ వర్మ 4 సిక్సర్ల సహాయంతో 34 పరుగులు చేశారు. మధ్యప్రదేశ్ విధించిన 170 పరుగుల లక్ష్యాన్ని గోవా 18.3 ఓవర్లలో సులభంగా ఛేదించింది. బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన తర్వాత, అర్జున్ టెండూల్కర్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా కూడా బరిలోకి దిగాడు. బ్యాటింగ్‌కు రాగానే మూడు ఫోర్లు కొట్టి దూకుడు చూపినా, 16 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద తిరుపరేష్ సింగ్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత అభినవ్ తల్వారేజా, కెప్టెన్ సుయష్ ప్రభుదేసాయి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు.

# మ్యాక్స్‌వెల్ ఐపీఎల్‌కు గుడ్‌బై

ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్‌వెల్ కూడా ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పాడు. ఐపీఎల్ 2026 మినీ వేలానికి తన పేరును రిజిస్టర్ చేసుకోలేదని తెలిపాడు. క్రికెటర్‌గా ఎదిగేందుకు ఐపీఎల్ తనకు ఎంతో ఉపయోగపడిందని, వరల్డ్ క్లాస్ ప్లేయర్లతో ఆడే అవకాశం దక్కిందని సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్‌ను పంచుకున్నాడు. ఐపీఎల్ అభిమానుల ప్రేమ వెల కట్టలేనిదని, తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పాడు. ఐపీఎల్ రిటైర్మెంట్ గురించి ప్రస్తావించకపోయినా.. హింట్ ఇచ్చాడు. 'ఐపీఎల్‌లో ఎన్నో మరపురాని సీజన్స్ తర్వాత ఈ ఏడాది వేలంలో నా పేరును రిజిస్టర్ చేసుకోవద్దని నిర్ణయించుకున్నాను. ఇది చాలా పెద్ద నిర్ణయం. ఈ లీగ్ నాకు ఇచ్చిన ప్రతిదానికీ ఎంతో కృతజ్ఞతతో ఈ నిర్ణయం తీసుకుంటున్నా. ఒక క్రికెటర్‌గా ఎదిగేందుకు నాకు ఐపీఎల్ ఎంతో ఉపయోగపడింది. వరల్డ్ క్లాస్ ప్లేయర్లతో పాటు అద్భుతమైన ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించింది. క్రికెట్ అంటే ఎంతో అభిరుచి గల అభిమానుల ముందు ఆడే అవకాశాన్నిచ్చింది. ఐపీఎల్‌లోని జ్ఞాపకాలు, సవాళ్లు, భారత అభిమానుల ఉత్సాహం నాతో శాశ్వతంగా ఉంటాయి. ఇన్నేళ్లుగా మీరు అందించిన మద్దతుకు ధన్యవాదాలు. మళ్లీ త్వరలో కలుస్తామని ఆశిస్తున్నాను'అని మ్యాక్స్‌వెల్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఇప్పటికే ఆండ్రీ రస్సెల్, ఫాఫ్ డుప్లెసిస్ ఐపీఎల్‌కు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో మ్యాక్స్‌వెల్ చేరాడు. వేలంలో అమ్ముడుపోమని గ్రహించే ఈ ముగ్గురు ఆటగాళ్లు మినీ ఆక్షన్‌కు దూరంగా ఉన్నారని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2012లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభిం చిన మ్యాక్స్‌వెల్ ముంబై ఇండియన్స్(2013), పంజాబ్ కింగ్స్ (2014-2017, 2020-21, 2025), ఢిల్లీ క్యాపిటల్స్ (2018) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(2021-2024) మొత్తం నాలుగు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ నాలుగు జట్ల తరఫున 141 మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ 23.88 సగటుతో 2819 పరుగులు చేశాడు. ఇందులో 18 హాఫ్ సెంచరీలున్నాయి. పంజాబ్ కింగ్స్ తరఫున గత సీజన్‌లో 7 మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ 48 పరుగులే చేసాడు. దాంతో ఆ జట్టు అతన్ని వేలంలోకి వదిలేసింది.



# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీ బాదిన అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచాడు. ఈ ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీలో బీహార్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న వైభవ్ సూర్యవంశీ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా మహారాష్ట్రతో జరిగిన మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగాడు. ఈ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన సూర్యవంశీ.. నాలుగో మ్యాచ్‌లో 61 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 108 పరుగులు చేశాడు. ఈ సెంచరీతో సూర్యవంశీ 12 ఏళ్ల రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. 2013లో మహారాష్ట్ర బ్యాటర్ విజయ్ జోల్ 18 ఏళ్ల 118 రోజుల వయసులో (109) సెంచరీ చేసి అతిపిన్నవయస్కుడిగా నిలిచాడు. ఇన్నాళ్లు చెక్కు చెదరకుండా ఉన్న ఈ రికార్డ్‌ను వైభవ్ సూర్యవంశీ బద్దలు కొట్టాడు. 14 ఏళ్ల 250 రోజుల వయసులో సూర్యవంశీ 108 పరుగులు చేసి ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో వైభవ్ సూర్యవంశీ తర్వాత ఆయుష్ మాత్రే(18 ఏళ్ల 135 రోజులు), ఆయుష్ మాత్రే(18 ఏళ్ల 137 రోజులు), షేక్ రషీద్(19 ఏళ్ల 25 రోజులు) ఉన్నారు. భారత్ తరఫున టీ20ల్లో మూడు సెంచరీలు నమోదు చేసిన అత్యంత పిన్నవయస్కుడిగా కూడా వైభవ్ సూర్యవంశీ నిలిచాడు. ఈ క్రమంలో తిలక్ వర్మ పేరిట ఉన్న రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. వైభవ్ సూర్యవంశీ 14 ఏళ్ల 250 రోజుల వయసులో ఈ ఫీట్ అందుకుంటే తిలక్ వర్మ(22 ఏళ్ల 7 రోజుల వయసు), దేవదత్ పడిక్కల్(22 ఏళ్ల 96 రోజులు), యశస్వి జైస్వాల్(22 ఏళ్ల 126 రోజులు), అహ్మద్ షేహ్‌జాద్(22 ఏళ్ల 127 రోజులు), ఉన్ముక్త్ చంద్(22 ఏళ్ల, 295 రోజులు) తర్వాత ఉన్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌పై 35 బంతుల్లో సెంచరీ బాదిన వైభవ్ సూర్యవంశీ.. రైజింగ్ ఆసియా కప్ టోర్నీలో భారత్- ఏ తరఫున 32 బంతుల్లో శతకం నమోదు చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో తాజా శతకం సాధించాడు. టీ20ల్లో ఒకే ఏడాది మూడు సెంచరీలు చేసిన బ్యాటర్లలో వైభవ్ సూర్యవంశీ 16వ బ్యాటర్‌గా నిలిచాడు. ఇందులో అతిపిన్న వయస్కుడు సూర్యవంశీనే. భారత్ తరఫున ఈ ఫీట్ సాధించిన ఏడో బ్యాటర్. విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, అభిషేక్ శర్మలు సూర్యవంశీ కంటే ముందు ఈ ఫీట్ సాధించారు. ఈ మ్యాచ్‌లో మహారాష్ట్రనే 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన బిహార్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 176 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ(61 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 108) సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. అనంతరం మహారాష్ట్ర 19.1 ఓవర్లలో 7 వికెట్లకు 182 పరుగులు చేసి గెలుపొందింది. పృథ్వీ షా(30 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 66) హాఫ్ సెంచరీతో చెలరేగగా.. నీరజ్ జోషి(24 బంతుల్లో 3 సిక్స్‌లతో 30) రాణించాడు.

# చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ

టీమిండియా స్టార్ ఓపెనర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. టీ20ల్లో 19 బంతుల్లోపు 7 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీలో భాగంగా ఉప్పల్ వేదికగా బరోడాతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున 18 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఐపీఎల్ హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్‌లో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. 19 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50 పరుగులు చేసి లింబానీ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. గత ఆదివారం బరోడాతో జింఖాన మైదానంలో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ భారీ శతకంతో చెలరేగాడు. 52 బంతుల్లో 148 పరుగులు చేశాడు. అదే జోరును తాజా మ్యాచ్‌లోనూ చూపించాడు. టీ20ల్లో అభిషేక్ శర్మకు 19 బంతుల్లోపు ఇది ఏడో హాఫ్ సెంచరీ. అయితే ఇందులో మూడు హాఫ్ సెంచరీ పంజాబ్ తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోపీలోనే నమోదు కాగా.. మరో మూడు ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున వచ్చాయి. భారత్ తరఫున ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 17 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ ఏడు హాఫ్ సెంచరీలు కూడా 2024 తర్వాతే నమోదు కావడం గమనార్హం. ఈ ఏడు హాఫ్ సెంచరీలను అభిషేక్ శర్మ 12, 14, 16, 17, 19 బంతుల్లో సాధించాడు. ఈ క్రమంలో అభిషేక్ శర్మ.. కీరన్ పోలార్డ్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను అధిగమించాడు. కీరన్ పొలార్డ్ 14, 17, 17, 18, 19, 19 బంతుల్లో 6 హాఫ్ సెంచరీలు నమోదు చేయగా.. ట్రావిస్ హెడ్ 16, 16, 17, 18, 19 బంతుల్లో 5 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా విధ్వంసంతో బరోడా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. అభిషేక్ శర్మకు తోడుగా అన్మోల్‌ప్రీత్ సింగ్(32 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ 8 వికెట్లకు 222 పరుగులు చేసింది. అనంతరం బరోడా 19.1 ఓవర్లలో 3 వికెట్లకు 224 పరుగులు చేసి గెలుపొందింది. హార్దిక్ పాండ్యా(42 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 నాటౌట్), శివాలిక్ శర్మ(31 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 47 నాటౌట్) పరుగులతో రాణించాడు.



# 'మోగ్లీ 2025' ట్రైలర్ విడుదల..

## ఆకట్టుకున్న సుమ తనయుడు రోషన్




ప్రముఖ యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మోగ్లీ 2025'. ఈ సినిమా విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్నట్టు తెలుపుతూ, సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. జాతీయ అవార్డు గ్రహీత, 'కలర్ ఫోటో' ఫేమ్ సందీప్ రాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. విడుదలైన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో రోషన్ కనకాల సరసన సాక్షి సాగర్ మదోల్కర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, వైవా హర్ష కీలక పాత్రలో కనిపించనున్నారు. టాలీవుడ్ యువ సంగీత సంచలనం కాలా భైరవ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. వినూత్నమైన కథాంశంతో వస్తున్న ఈ సినిమాతో రోషన్ మంచి విజయాన్ని అందుకుంటాడని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.



# మరణాలను మీమ్స్‌గా మార్చడం పాపం

## : జాన్వీ కపూర్ ఆవేదన

అతిలోక సుందరి, దివంగత శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో నెలకొన్న ఓ దారుణమైన ధోరణిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖుల మరణాలను సైతం వినోదం కోసం మీమ్స్‌గా మార్చే సంస్కృతిపై ఆమె తీవ్రంగా స్పందించారు. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ తీరు మానవ నైతికతను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తన తల్లి శ్రీదేవి మరణం గురించి మాట్లాడాల్సి వచ్చిన ప్రతీసారి ఎంతో జాగ్రత్తగా ఉంటానని జాన్వీ తెలిపారు. "అమ్మ మరణాన్ని అడ్డం పెట్టుకుని పబ్లిసిటీ సంపాదించుకోవాలని చూస్తున్నానని ప్రజలు అనుకుంటారేమోనన్న భయంతో చాలాసార్లు ఆ విషయంపై మాట్లాడటానికే వెనుకాడాను. ఆ సమయంలో నేను అనుభవించిన బాధ, భావోద్వేగాలు పూర్తిగా వ్యక్తిగతమైనవి. వాటిని మాటల్లో చెప్పలేను" అని ఆమె తన ఆవేదనను పంచుకున్నారు. ప్రస్తుత జర్నలిజం, సోషల్ మీడియా తీరు ప్రమాదకరంగా మారుతోందని జాన్వీ అన్నారు. "ఇటీవల ధర్మేంద్ర గారు చనిపోయారంటూ వదంతులు సృష్టించి, దానిపైనా మీమ్స్ చేశారు. ఒకరి మరణాన్ని మీమ్‌గా మార్చడం ఎంతో పాపం. ఈ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది" అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

2018 ఫిబ్రవరి 24న దుబాయ్‌లోని ఓ హోటల్‌లో బాత్‌టబ్‌లో ప్రమాదవశాత్తు పడి శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ విషాదం జరిగిన కొద్ది నెలలకే జాన్వీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. తల్లిని కోల్పోయిన బాధలో ఉన్న తమ కుటుంబాన్ని మీడియా ప్రశ్నలు, సోషల్ మీడియా మీమ్స్ మరింత వేదనకు గురిచేశాయని ఆమె గుర్తుచేసుకున్నారు.



# హిందీలో స్టార్‌డమ్ చూపిస్తేనే గౌరవం

ఇస్తారని వ్యాఖ్య లేకపోతే కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా దొరకదని విమర్శ భాషతో సంబంధం లేకుండా పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ బాలీవుడ్ పనితీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందీ, మలయాళ చిత్ర పరిశ్రమల మధ్య పని సంస్కృతిలో చాలా వ్యత్యాసం ఉందని ఆయన అన్నారు. హిందీలో పెద్ద స్టార్ అనిపించుకోకపోతే తీవ్రమైన నిర్లక్ష్యానికి గురికావాల్సి వస్తుందని తన అనుభవాలను పంచుకున్నారు. ఓ తాజా ఇంటర్వ్యూలో దుల్కర్ మాట్లాడుతూ.. "బాలీవుడ్‌లో నటించేటప్పుడు, నేను స్టార్ అని అందరినీ నమ్మించాల్సి వచ్చేది. నా చుట్టూ ఇద్దరు వ్యక్తులు ఎప్పుడూ ఉండేవారు. మనం లగ్జరీ కారులో వస్తేనే మనల్ని స్టార్‌గా గుర్తిస్తారు. అలా లేకపోతే సెట్‌లో కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా ఇవ్వరు, మానిటర్ చూడటానికి కూడా స్థలం కేటాయించరు" అని అన్నారు. 2018లో 'కార్వాన్' చిత్రంతో దుల్కర్ హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. మలయాళ చిత్ర పరిశ్రమ ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటుందని దుల్కర్ వివరించారు. "మా ఇండస్ట్రీలో సినిమాలకు ఎక్కువ ఖర్చు ఉండదు. ఇక్కడ లగ్జరీకి ఎవరూ ప్రాధాన్యం ఇవ్వరు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో షూటింగ్ చేస్తాం. చాలా వస్తువులు ఇంటి నుంచే తెచ్చుకుంటాం" అని రెండు పరిశ్రమల మధ్య ఉన్న తేడాను స్పష్టం చేశారు. ఇక దుల్కర్ సినిమాల విషయానికొస్తే, ఆయన ఇటీవలే 'కాంత' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా డిసెంబర్ 12 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానున్నట్లు తెలుస్తోంది.

# యానిమల్ ఛాన్స్ వచ్చివుంటే తిరస్కరించే దాన్ని

## : రసిక దుగల్



బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మీర్జాపూర్', 'ఢిల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అది నా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు 'యానిమల్' వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా 'నో' చెప్పేదాన్ని. ఎందుకంటే పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రాజెక్ట్‌ను నేను ఒకరోజు అంగీకరిస్తానేమోననేదే నా అతిపెద్ద భయం అని రసిక దుగల్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

----------

# బాహుబలి నిర్మాతలతో రామ్..

## కెరీర్ లోనే ఫస్ట్ టైమ్ ఇలా!




: ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని అంటేనే మాస్ స్టెప్పులు, లవర్ బాయ్ లుక్స్ గుర్తొస్తాయి. 'ఇస్మార్ట్' ఎనర్జీతో బాక్సాఫీస్ ను షేక్ చేయడం అతని స్టైల్. అయితే ఎప్పుడూ ఒకే రకమైన కథలు చేస్తే కిక్ ఏముంటుంది? అందుకే ఈసారి రామ్ రూటు మార్చారు. ఆడియెన్స్ ను ఎంటర్టైన్ చేయడం మాత్రమే కాదు, ఈసారి సీటు అంచుల మీద కూర్చోబెట్టి భయపెట్టడానికి రెడీ అవుతున్నారు. ప్రస్తుతం 'ఆంధ్రా కింగ్ తాలూకా' సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న రామ్, తన తర్వాతి సినిమా కోసం ఒక షాకింగ్ డెసిషన్ తీసుకున్నారు. రొటీన్ కమర్షియల్ సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి, కెరీర్ లోనే మొట్టమొదటిసారిగా ఒక 'హార్రర్' కథను ఎంచుకున్నారు. రామ్ పోతినేని హార్రర్ సినిమా చేయడం అంటేనే ఒక సెన్సేషన్. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఏంటంటే.. ఈ సినిమాను నిర్మిస్తోంది సాక్షాత్తూ బాహుబలి లాంటి దృశ్యకావ్యాలను అందించిన 'ఆర్కా మీడియా వర్క్స్'. ఇండియాలోనే టాప్ ప్రొడక్షన్ హౌస్ గా పేరున్న ఆర్కా మీడియా, రామ్ తో సినిమా చేస్తుందంటే ఆ స్కేల్ ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇంత పెద్ద బ్యానర్, స్టార్ హీరో కాంబినేషన్ లో సినిమా అంటే బడా డైరెక్టర్ ఉంటారని అనుకోవడం సహజం. కానీ ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ఈ సినిమాతో 'కిషోర్' అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. ఒక డెబ్యూ డైరెక్టర్ చెప్పిన కథకు రామ్, ఆర్కా నిర్మాతలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటే ఆ స్క్రిప్ట్ లో విషయం ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో విరుపాక్ష లాంటి సినిమాలు హార్రర్ జానర్ లో టాలీవుడ్ స్థాయిని పెంచాయి. ఇప్పుడు రామ్ లాంటి స్టార్ హీరో ఈ జానర్ లోకి రావడం కచ్చితంగా మంచి విషయమే. కొత్త దర్శకుడు కిషోర్ ఈ కథను కేవలం భయపెట్టడానికే కాకుండా, ఒక బలమైన ఎమోషన్ తో రాసుకున్నారని ఇన్ సైడ్ టాక్. 'ఆంధ్రా కింగ్ తాలుకా'లో ఎమోషనల్ గా టచ్ చేసిన రామ్, నెక్స్ట్ ఆర్కా మీడియా ప్రాజెక్ట్ తో ఆడియెన్స్ లో భయం పుట్టించడానికి సిద్ధమయ్యారు. అధికారిక ప్రకటనతో పాటు మరిన్ని వివరాలు త్వరలోనే బయటకు రానున్నాయి.

# అడల్ట్ కామెడీతో సైక్ సిద్ధార్థ

టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్ధార్థ'. మీలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.




------------